# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.17.12.2024.

**"Voices for Change: No to Drugs, Yes to Life" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నగర పోలీస్ కమీషనర్ శ్రీ. ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు.**

మాదక ద్రవ్యాల వినియోగ సమస్యను ఎదుర్కొనటానికి ముందడుగు వేసే లక్ష్యంతో, విజయవాడలోని ఆంధ్రా లాయోలా కాలేజీ ఆధ్వర్యంలో "Voices for Change: No to Drugs, Yes to Life" అనే అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనానికి ముఖ్య అతిదిగా నగర పోలీస్ కమీషనర్ శ్రీ.ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ...... "మాదకద్రవ్య వినియోగం వ్యక్తులను మాత్రమే కాదు, కుటుంబాలను, సమాజాన్ని కూడా నిర్వీర్యం చేస్తుందని. "దేశవ్యాప్తంగా 11 మిలియన్లకు పైగా యువత మాదకద్రవ్యాల బారిన పడుతున్నందున ఇది అత్యంత ఆందోళనకర అంశం. కేవలం చట్ట అమలుతో ఈ సమస్యకు పరిష్కారం దొరకదు. సమాజం అందరూ కలిసి ముందుకు రావాలి. యువత మాదకద్రవ్య రహిత జీవనానికి ఆదర్శంగా నిలవాలి." అని ఆయన అన్నారు. అదే విధంగా సైబర్ నేరాల మరియు డిజిటల్ అరెస్ట్ ల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ.ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు, సెంట్రల్ ఎ.సి.పి. శ్రీ దామోదర్ గారు, మాచవరం ఇన్స్పెక్టర్ ప్రకాష్ గారు, ప్రిన్సిపల్ రెవ. ఫా. జి.ఎ.పి. కిషోర్, పిటి పార్కర్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, తబితా, మహిళా సెల్ కోఆర్డినేటర్, మోసెస్ వందన్, అనిమేటర్- AICUF, మరియు డాక్టర్. స్యామ్యూల్ దయాకర్, కోఆర్డినేటర్ - MAGIC ఇతర ప్రముఖులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

* * *